క్లుప్తంగా

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



పవన్‌ను అభినందిస్తున్న ఆర్డీఓ రామకృష్ణారెడ్డి

రాజంపేట : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ చాంబరులో జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో స్వర్ణ పతకం సాధించిన సాయిపవన్‌ను ఆర్డీఓ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన శారీరక, మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు విద్య, ఉపాధి నందు క్రీడాకోటా ద్వారా మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. తర్ఫీదు ఇచ్చిన ద్రోణచార్య మార్షల్ అకాడమీ అధ్యక్షుడు, మాస్టర్ సునీల్‌కు ప్రత్యేక అభినందనలను తెలిపారు.

సమస్యలపై ఆరా

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామం కొత్తపల్లిలో మంగళవారం గ్రామ నాయకులతో కలిసి గ్రామ సమస్యలపై మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి చర్చించారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి డ్రైనేజీ, తాగునీరు, జగనన్న సురక్ష, సంక్షేమ పథకాలు అందడంపై ఆరా తీశారు.

ఉత్కంఠ భరితంగా షటిల్ టోర్నీ



స్మాషర్స్ టోర్నమెంట్ విజేతలు

నందలూరు (రాజంపేట) : నందలూరు రైల్వే కేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా ఆధ్వర్యంలో స్మాషర్స్ గ్రూప్ నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్ విజేతలుగా రాజంపేటకు చెందిన శంకర్, షావలిలు నిలిచి రూ. 6 వేలు నగదుతోపాటు ట్రోఫీని అందుకున్నారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్‌లో నందలూరుకు చెందిన న్యాయవాది మోహన్, మస్తాన్‌లు గట్టి పోటీనిచ్చారు. కోడూరుకు చెందిన మురళీ, సూరి తృతీయ బహుమతి రూ. 3 వేలు నగదు, షీల్డ్‌లను గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను రైల్వే అధికారి రవిశంకర్‌లు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో హీరాసింగ్, దినేష్, సాయి, సంతోష్, తేజ, అభినవ్, ధర్మతేజ, ప్రవీణ్, రాఘవ, సుధీర్, జన పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెనగలూరు : ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ గిరీష్ కుమార్‌కు ముదిరాజ్ సంఘం వారు ఆర్థికసాయం చేశారు. ఈటమాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్‌ల సంఘం వారు రూ. 40 వేలు నగదు, రెండు బస్తాల బియ్యంను కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో లక్ష్మీనరసయ్య, చంద్ర, మల్లి, సుబ్బన్న, సుబ్బరాయుడు, నారాయణ, పెంచలయ్య, జయరాం, చిన్నయ్య, శివరాం ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

వినయ్‌కుమార్‌కు సేవా పురస్కారం

రాయచోటి టౌన్ : పట్టణానికి చెందిన డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్టు డైరెక్టర్ వినయ్‌కుమార్‌కు మహాత్మా గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారాన్ని అందజేశారు. మంగళవారం తెలంగాణ సరస్వతి పరిషత్‌లో లంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పురస్కారాన్ని వినయ్‌కుమార్‌కు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.వేణుగోపాలచారి చేతులమీదుగా అందుకున్నట్లు వినయ్‌కుమార్ తెలిపారు.

పంటల మద్దతు దరకు చట్టబద్ధత కల్పించాలి

రాయచోటి అర్బన్ : పంటలకు మద్దతు దర కల్పించే విషయానికి చట్టబద్ధత కల్పించాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాసులు, పీఎల్ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య పిలుపు మేరకు మంగళవారం రాయచోటిలో నిర్వహించిన బ్లాక్ డేలో భాగంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలన్నారు. వ్యవసాయ రంగానికి నష్టాన్ని కలిగించే విధానాలను బీజేపీ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. లఖింపూర్ ఖేరిలో 2021లో నలుగురు రైతుల మృతికి కారణమైన కేంద్రమంత్రి మిశ్రాపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. రంగారెడ్డి, సీఐటీయూ నేతలు రమణ, ఫయాజ్, భాగ్యలక్ష్మి, వెంకటయ్య, క్రిష్ణప్ప, సుధీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజంపేటలో పశు విజ్ఞాన బడి

రాజంపేట రూరల్ : పాడి రైతులు వారు పోషించుకునే పాడి పశువుల పెంపుదలపై దృష్టి సారించారించాలని పశు సంవర్ధకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై విజయభాస్కరరావు కోరారు. మండల పరిధిలోని అత్తిరాల దళితవాడలో మంగళవారం పశు విజ్ఞానబడిని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాడి పశువుల ఎదకాలన్ని సకాలంలో గుర్తించాలని పాడి రైతులను కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె.భాగ్యవతి, జేవీఎం ఎం.వరదయ్య, ఎ.విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే పరమావధిగా జననేత పాలన

- పేదల కోసం సీఎం అహర్నిశలు కృషి
- ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి
- ఆరోగ్య ఆంధ్రనే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

రాజంపేట రూరల్ : రాష్ట్ర ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని హస్తవరం గ్రామ సచివాలయంలో మంగళవారం వేడుకగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు ముందుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆకేపాడు పీహెచ్‌సీ వైద్యులు ఎస్.అశ్వినీచంద్ర పర్యవేక్షణలో వైద్యులు అందజేస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చిన వృద్ధులను, మహిళలను వారు ఏ సమస్య మీద వచ్చారో ఆరా తీశారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల రారాజు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మనం ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 275 మందికి వైద్య పరిక్షలు నిర్వహించినట్లు డాక్టర్ అశ్వినీచంద్ర తెలియజేశారు. ఇదే సమయంలో నలుగురిని ఉన్నత వైద్యం కోసం రెఫర్ చెసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు హస్తవరం మహేంద్రరెడ్డి, చొప్పా లక్ష్మికర్‌రెడ్డి, ఉప సర్పంచ్ డి.నరసింహరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు హస్తవరం ఉమామహేశ్వరరెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, దండు గోపీ, దాసరి పెంచలయ్య, డి.బాస్కరరాజు, డి.శివరామరాజు, ఆకేపాటి ప్రసాద్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు యాదవ్, వెలగచెర్ల గంగిరెడ్డి, ఆది నారాయణ రాజు, ఎ.రామరాజు, సుబ్బనరసయ్య, కె.రజనీకాంత్‌రాజు, కె.వినోద్‌కుమార్‌రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలచెరువులో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రాధన్యత గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి విజయ్‌కుమార్, జెడ్పీటీసీ రమణ, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హైదర్‌వలి, ఎస్‌ఐ కొండారెడ్డి, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

నందలూరు (రాజంపేట) : ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లి గ్రౌండ్‌లో సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి 3225 వ్యాధులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. పేదలు వ్యయ ప్రయాసాలు కలుగకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రంమలో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, ప్రభుత్వ వైద్యాధికారులు సృజన, చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, ఎంపీటీసీ అనుదీప్, వైఎస్సార్‌సిపి నాయకులు గడికోట సుబ్బారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, నడివీధి సుధాకర్, ఆర్ముగం విశ్వనాథ్, నాగసుబ్బయ్య, కాకిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

పెనగలూరు : జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శమని సిద్దవరం సర్పంచ్ రాఘవరెడ్డి ప్రేమలతా రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వలన ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందుతున్నాయని ఆమె తెలిపారు. సిద్దవరంలో 267 మందికి ఓపీ చూశామని, ఇద్దరికి గుండె జబ్బులని నిర్ధారించి ఒకరిని కడపకు, మరొక్కరిని తిరుపతికి రెఫర్ చేసినట్లు వైద్యుడు రాశీష్ తెలిపారు. తహసీల్దార్ శ్రీధర్ రావు, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు, ఆర్‌ఐ చంద్రమోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సిహెచ్ రాజు, సెక్రటరీ సాయి, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

ఒంటిమిట్ట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం అని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతరాజుపల్లి గ్రామంలోని జెడ్పీ హెచ్‌ఎస్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. శిబిరాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీశారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

రాయచోటి అర్బన్ : పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజల కోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష చికిత్సా శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్ కోరారు. మంగళవారం కొత్తపల్లె అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షణ శిబిరాన్ని ఆయన మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌తో కలసి పరిశీలించారు. వైద్యపరీక్షల అనంతరం రోగులకు ఆరోగ్య కిట్‌లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ అధికారిణులు ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్‌లను పరిశీలించారు. ఈనెల 5న తిరుపతినాయుడు కాలనీ యూపీహెచ్‌సీ, 7న కొత్తపేట రామాపురం యూపీహెచ్‌సీ, 10న బండ్లపెంట యూపీహెచ్‌సీ పరిధులలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యురాలు మైమూన్ బీ, మున్సిపల్ ఆర్‌ఐ మల్లికార్జున, టీపీఓ లక్ష్మి, డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం నోడల్ అధికారి విష్ణు, వైద్యులు మహేశ్వరరాజు, భానుప్రకాష్, జియావుల్లాలతోపాటు ఏఎన్‌ఎంలు, సచివాలయం సిబ్బందిలు పాల్గొన్నారు.



రాజంపేట రూరల్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యమని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాలిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో కుటుంబాల సర్వే నిర్వహించి వారిలో వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టు వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీఓ విజయారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో..

పుల్లంపేట : పుల్లంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలోని సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి, 62 లక్షల కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురాం, తహసీల్దార్ నరసింహకుమార్, సర్పంచ్ మణికంఠ, ఎంపీటీసీ సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రంగారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సానే శేఖర్, పంచాయతీ కార్యదర్శి గిరి, వలంటీర్లు, కంటివైద్య నిపుణులు ఓబులేశు, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు రక్షగా నిలబడుతుందని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పడమటికోన గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవనాథరెడ్డి మాట్లాడుతూ పేదల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పలువురు ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి కావాల్సిన మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డా.సునీతరెడ్డి, డా.సంయుక్త, డా.రియాజ్, ఎంపీడీఓ సురేష్‌బాబు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబురెడ్డి, గురివిరెడ్డి, శేషారెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, రామచంద్రా రెడ్డి, గంగులయ్య, చుక్క అంజనప్ప, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం

లక్కిరెడ్డిపల్లె : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలను వారు తనిఖీ చేసి విద్యార్థులకు హాజరు పట్టికతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతిపై ఆరా తీశారు. ఏ రోజుకు ఆరోజు కూరగాయలు, నిత్యావసర సరుకులు, ఆకు కూరలు సరఫరా చేసి విధంగా చూడాలని ప్రిన్సిపాల్ విజయకు సూచించారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని, చెడిపోయిన ఫ్యాన్లను తాను మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, నారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాయచోటి అర్బన్: రోగులకు మెడికల్ కిట్లు అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్‌లు



ఓబులవారిపల్లె: మాట్లాడుతున్న సాయికిషోర్ రెడ్డి పాల్గొన్న అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు

■ ప్రతి ఇంటినీ, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తినీ ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అనంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డిలతో కలిసి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

గాలివీడు : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ శేఖర్‌నాయక్ అన్నారు. వెలిగల్లు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు వైద్యులు వైద్య చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబా ఫక్రుద్దీన్, ఎంపీటీసీ సభ్యులు నవాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వీరబల్లి (రాయచోటి టౌన్) : ఎస్జీఎఫ్‌ఐ క్రీడా పోటీలలో వీరబల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు సాఫ్ట్ బాల్, బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వెంకట శివకుమార్, సాహుల్, కీర్తిప్రియ, కావ్య, రామ్‌చరణ్, నాగేశ్వర, వినయ్‌కుమార్, రెడ్డి సంజనలు ఎంపికైన వారిలో ఉన్నారు. వీరిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వేణుమాధవరాజు, ఇతరా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అండర్–19 కబడ్డీకి ఎంపికైన విద్యార్థి

రాయచోటి టౌన్ : రాయచోటి ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విష్ణు రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైనట్లు ఈ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రేవతి తెలిపారు. శనివారం వేంపల్లె మండలం గండిలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అండర్–19 కబడ్డీ పోటీలలో జరిగిన ఎంపికలో తమ విద్యార్థి ఎంపికయ్యాడన్నారు.



రాయచోటి టౌన్: విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పుల్లంపేట : ఇటీవల జరిగిన అండర్–19, అండర్–17 బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్‌లో జాతీయస్థాయిలో జరిగే టోర్నమెంట్‌కు కడప జిల్లా జట్టు తరపున కొత్తపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి క్రీడలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పుల్లంపేట: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్‌లు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

సిద్దవటం : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రంగలక్ష్మి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రజలు విషజ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నివాస గృహాల చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారంను డ్రైడేగా పరిగణించాలన్నారు. నీరు నిల్వ ఉంటే దానిలో దోమలు గ్రుడ్ల వలన దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. దీంతో రోగాలు సోకుతాయన్నారు. జ్వరాలు సోకినవారు గ్రామ సమీపంలో ఉన్న పీహెచ్‌సీలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ

రాయచోటి టౌన్ : ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ట్రాఫిక్ ఎస్‌ఐ మహమ్మద్ రఫీ విద్యార్థులకు సూచించారు. మంగళవారం రాయచోటి పట్టణం ఎస్‌జీఓ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన మీరు సురక్షితంగా ఇంటికి వెళ్లడమే కాకుండా రోడ్డుపై వెళ్లే వారిని కూడా ప్రమాదానికి గురి చేయకుండా ఉంటారన్నారు. అలాగే మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. వాహనాల తనిఖీ సమయంలో మైనర్లు పట్టుబడితే వాహనదారుల యజమానులకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే అతి వేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్‌ఐ జోసఫ్, చైతన్య స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వాతాతలకు ఆసరాగా సీఎం జగన్

సంబేపల్లె : అవ్వాతాతలకు సీఎం జగన్ ఆసరాగా నిలిచారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం సంబేపల్లి మండలానికి సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ ఆవుల నాగశ్రీ అధ్యక్షతన జరిగిన సమవేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తుండటంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి అవ్వాతాతలు, వితంతువులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గానికి 2271 నూతన పెన్షన్లు మంజూరు కాగా అందులో సంబేపల్లె మండలానికి 340 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి రూ. 3 వేలు పెన్షన్ అందిస్తారన్నారు. ప్రజలకు సంక్షేమం అందిస్తున్న వైఎస్ జగన్‌ను మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు ఆశీర్వదించాలని శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారన్నారు. రూ. 350 కోట్ల నిధులు స్వాహా చేశారన్న బలమైన ఆధారాలున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని బయటకు రానియ్యకుండా పచ్చ మీడియా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తోందని తెలియజేశారు. పేదలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నందుగా ప్రతిపక్షాలు సీఎం జగన్‌ను విమర్శిస్తున్నారా అని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరం రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, గోర్ల రమేష్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఉదయకుమార్ రెడ్డి, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరీభాయ్, నరసింహులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయం

సంబేపల్లె : రైతు సంక్షేమమే వైఎస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారంమండలంలోని దేవపట్ల గ్రామం బుడ్డారెడ్డిగారిపల్లిలో నూతనంగా నిర్మించిన ఎఫ్‌పీఓ (రైతు ఉత్పాదక సంఘాల) కలెక్షన్ సెంటర్ ప్రారంభంలో ఎంపీపీ ఆవుల నాగశ్రీ లక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ కలెక్షన్ సెంటర్‌ను ఉద్యాన శాఖ వారు వెలుగు డిపార్టుమెంట్‌లో ఉన్న ఎఫ్‌పీఓ గ్రూపుకు 75శాతం సబ్సిడీతో రూ. 11, 25,000లు సబ్సిడీ ఇచ్చామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పేదలకు కొండంత అండ ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని దిగువ వరాచపల్లికు చెందిన కొండూరు వెంకటరమణరాజుకు రూ. 68వేలు, కుంటకిందపల్లెకు చెందిన ఎస్.మునలయ్యకు రూ. 78 వేలు, బుర్రవాండ్లపల్లెకు చెందిన జి.వెంకటేశ్వరీకి రూ. 16 వేలు, రాయచోటిలోని వాల్మీకి స్ట్రీట్‌కు చెందిన మొహరాజుద్దీన్‌కు రూ. 1.30 లక్షలు, ముసల్‌రెడ్డిగారిపల్లికి చెందిన ఏ.వెంకటసుబ్బమ్మకు రూ. 1.80 లక్షలు విలువజేసే చెక్కులను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అందించారు.